# వెంకట సత్యస్టాలిన్

జ్ఞాపకాల తేగలపాతర

## శ్రీరమణ



VVIT
VASIREDDY VENKATADRI
INSTITUTE OF TECHNOLOGY

**VENKATA SATYA STALIN**

Gnapakaala Tegala Paathara

*Sriramana*

© Writer

Published by
**VVIT**
Namburu, Guntur Dt.

First Print
**2020**

VVIT Book Series No. 8

Copies : **1000**

Cover & Illustrations
**Mohan & Shankar**

Cover Design
**A. Giridhar Lal**
97042 44344

₹ **120.00**

Sole Distribution
**Analpa Book Company**
Ground Floor, GK Prashanthi Nilayam,
GK Colony Main Road, Near Neredmet Cross Road,
Secunderabad - 500 094, Telangana State, India
Cell: +91 709 3800 678; E-mail: analpabooks@gmail.com

DTP
R. Parameswar
99852 97169

Layout
Lakshmi Prasanna Graphics
98660 16690

Printed
Rainbow Print Pack
Hyderabad, T.S.
040-23731620 / 23741620



# నేనూ - పీవి

అసలు అతని పేరు పాములపర్తి వెంకటనరసింహారావు. మిత్రులంతా పీవీ అని పిలిచేవారు. నిజానికి అతనికి అలా పిలవడమే యిష్టం. 1971లో కాబోలు, అప్పుడతను రాష్ట్రముఖ్యమంత్రి కాబోలు. ఇప్పటికంటే దాదాపు ముప్పై, ముప్పైనాలుగేళ్లు చిన్నవాడు. వయసుకి తగని ఉత్సాహంతో వుండేవాడు. కాని అప్పుడింత సెక్యూరిటీ గొడవా వుండేది కాదు. ఎక్కడికైనా వెళ్లాలంటే వెళ్లిపోవడమే. నేను హిమాయత్‌నగర్‌లో ఒక కారుషెడ్డులో వుండేవాణ్ణి. అన్నాడతను చాలాసార్లు, "మిత్రమా! నువ్వు ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌కి మకాం మార్చెయ్యి, నేను చెబుతా కదా" అని.

"నేనెందుకు ప్రభుత్వ క్వార్టర్స్‌లో వుండాలి? అందుకు నాకున్న అర్హతేమిటి?" అని ప్రశ్నించుకునేవాణ్ణి. పీవీ మహామేధావి. "సత్యం! నాకు తెలుసు. నీ మనసులో ఏమాలోచిస్తున్నావో. నువ్వు యీ రాష్ట్రానికి చేస్తున్న సేవ. పైగా ఏ పదవీ ఆశించకుండా..." తర్వాత క్రమేపీ స్వరం గద్గదమై, సొంతం ఆగిపోయి పెదాలు మాత్రమే కదులుతున్నాయి. తెలియకుండానే నా కళ్లు చెమర్చాయి. అతను ఎదుటివారిలో వున్న ప్రతి చిన్న మంచిలక్షణాన్ని గమనించి గుర్తుపెట్టుకునేవాడు. "రాసిపెట్టి వుండి నేను సిఎమ్ అయా, నువ్వు కాలేదు అంతే తేడా" అన్నాడు ఉర్దూలో మీర్జాగాలిబ్ మాటల్ని కోట్ చేస్తూ. అతనికి అదొక అలవాటు. 1954లో కాబోలు నేనతనికి గాలిబ్ గజల్స్‌ని, కొన్ని కవితల్ని వినిపించాను. "సత్యం! నాకు ఆ కవి రచనలన్నీ కావాలి. రేపటికే" అన్నాడు. ఏం చెయ్యాలి? అప్పటికి కాపీలు తీసే యంత్రాలు లేవు. అప్పుడేముంది, అణా యిస్తే రెండు దస్తాల తావులు, సిరాబుడ్డి,

పుల్లకలం– తీసుకుని కూచున్నాను. 'చాయ్' అని వినిపించింది. తలెత్తి చూద్దును కదా ఎదురుగుండా పీవీ. చేతిలో ఫ్లాస్కు! ఎప్పుడు తెల్లవారిందో తెలియదు. బొత్తిపెట్టి అయనకు యిచ్చాను. అతనిదొక విచిత్రమైన తత్వం. ఉన్నట్టుండి ఏదో సందేహం వచ్చేది. సత్యాన్వేషణ మొదలయ్యేది. ఒకసారి అలంకారశాస్త్రంలో ఒక సున్నితమైన అంశంపైన సందేహం వచ్చింది. అలాంటి సందర్భం వస్తే అతనికి వేళాపాళా లేదు, బిళ్లకండువా వేసుకుని బయలుదేరడమే.



విశ్వనాథ సత్యనారాయణ వేయిపడగలు మొదటిసారి యిద్దరం కలిసే చదివాం. తను పెద్దగా వుద్వేగపడినట్లు కనిపించలేదు. బాపిరాజు నారాయణరావు కూడా చదివాం. అందులో నారాయణరావుపాత్ర బాపిరాజే. వేయిపడగలలో ధర్మారావుపాత్ర విశ్వనాథ. పీవీ కొంచెం నిదానస్థుడు. ఒక వారం తర్వాత "వేయిపడగలు బావుంది, మళ్లీ చదివా" అన్నాడు. ఆరునెలలు గడిచిపోయాక "హిందీలోకి తర్జుమా చేస్తున్నా, సహస్రఫణ్" అన్నాడు. అప్పుడే ప్రారంభదశలో వుంది. ఏవో కొన్ని సంగతులు చర్చించాం. అవన్నీ ఇప్పుడు

# వన్దే మాతరమ్

పందొమ్మిదివందల ప్రారంభదశకంలో కాబోలు బెంగాల్‌లో భయంకరమైన కరువు వచ్చింది. నాకు బాగా జ్ఞాపకం, అప్పుడు వారన్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా వున్నాడు. మనిషి మంచివాడే, కాని అతని మాట ఎంతవరకు సాగుతుంది? నేనంటే వారన్‌కి వెర్రి అభిమానం. ఏ సమస్య వచ్చినా "టేక్ ది కమెంట్స్ ఆఫ్ అవర్ స్టలీన్" అనేవాడని ఆంతరంగికులు చెబుతుండేవారు. ఒక వైపు బంకిన్, మరోవైపు వారన్. అసలే కరువుతో గొడవగా వుంటే మనవాడు సన్యాసి విప్లవం లేవతీశాడు. వందేమాతరం పాట కట్టాడు. అది దేశానికి మార్చింగ్ సాంగ్‌లా అయిపోయింది. పాట రాశాక బంకిన్ కబురుపెట్టాడు. ఎక్కడ కంచికచర్ల, ఎక్కడ కలకత్తా? చేసే దేముంది, వెళ్లాను. ఒక పెద్దగుహలాంటి సత్రం, దాన్నిండా సన్యాసులు. వేరే చిన్నగుహలోకి తీసుకెళ్లారు. "బెంకట్! మీరు యీ పాట విన్నాకనే బయటకు వెళ్లేది. లేదంటే యీ నాలుగురాళ్ల మధ్యనే సమాధి అయిపోతుంది" అన్నాడు. నేను మౌనంగా వుండిపోయాను. బంకించంద్ర ఒక కొండరాయి మీద కూచుని ట్యూన్‌లో పాడి వినిపించాడు. బావుందనిపించింది. "ఏది మళ్లీ..." అని సైగ చేశాను. కాగడా వెలుతురులో చదివి, కాదు పాడి వినిపించాడు. నాలుగైదు సవరణలు చెప్పాను. చాలా చిన్నవే, అయినా బంకిన్ చాలా సంతోషించాడు. "అందుకే బయట విన్పించకుండా యీ గీతం మూడు నెలలుగా యీ చీకటిగుహలో కూచుంది" అన్నాడతను.

'ఆనందమఠం' నవల, దాని కథాకమామీషు యిక్కడ వివరించాలంటే తెమిలే సంగతి కాదు. అసలు మనం ఎన్ని అనుకున్నా బెంగాలీల పద్ధతిలో ఒక ప్రత్యేకత వుంది. సుభాష్ అజాద్ హింద్ ఫౌజ్ పెట్టబోయేముందు నాతో చర్చించాడు. నేను సూచనగా అన్నాను. "పోనీ పెద్దాయనని వొప్పించే ఫౌజుకి శ్రీకారం చుట్టవచ్చు కదా" అని. టోపీ ఒకసారి తీసి, తిప్పి మళ్లీ పెట్టుకున్నాడు. అదేమి జవాబో నాకు అర్థం కాలేదు.



ఉన్నట్టుండి బర్మా నుంచి కబురు. 1915 కాబోలు. తిలక్ అక్కడి మాండలే జైలులో కూచుని గీతారహస్యం రాస్తున్నాడు. నేను తిలక్‌ని గంగాధరం అనేవాణ్ణి. మా మధ్య చనువు అలాంటిది. "గీతలో నాకు అర్థమైన సారాన్ని జాతికి అందించాలని యిందులోకి దిగాను. నీలో సత్యం వుంది. చూసి నిష్పాక్షికంగా చెబితేనే అచ్చుకు వెళ్తుంది" అన్నాడు. ఏమంటాం? పెద్దవాడు. పైగా అప్పటికే గాంధీ ఒకటి రెండు సందర్భాలలో యీ సంగతి నాతో గుజరాతీలో గొణిగాడు.

ఇటు జాతీయ ఉద్యమంలో కీలకపాత్ర వహిస్తూ, అటు గీతోపదేశం మీద దృష్టి పెట్టాలంటే కొంచెం శ్రమే. కాని తప్పదు.

ఆలీసోదరులకు నేనంటే వల్లమాలిన అభిమానం. జిన్నాతో సంప్రతింపులంటే సబర్మతి ఆశ్రమంలో మొదట నాపేరే వినిపించేది. ఠాగోర్‌కి నోబెల్ వచ్చినపుడు అందరూ విస్తుపోయారు. నేను పోలేదు. ఎందుకంటే అంతకు ఏడాది క్రితమే శాంతినికేతన్‌కు వెళ్లినప్పుడు ఠాగోర్‌కి జోస్యం చెప్పాను. 'ఇందు' అప్పుడు అక్కడే చదువుతోంది. ఆయన నా మాటకు ఎలా స్పందించాడో ఆ నిడివైన గెడ్డంలోంచి నేను వెంట్రుకవాసి కూడా గ్రహించలేక పోయాను. రవీంద్రుడు చాలా నిండైన మనిషి. నోబెల్ వచ్చాక గీతాంజలి

# పిఠాపురంలో ఠాగోర్

దేశమంతా రేపు ఆలోచించే సంగతిని వంగదేశం నిన్ననే ఆలోచిస్తుందని ఆరోజుల్లో చెప్పుకునేవారు. అటు శరత్‌చంద్ర, ఇటు రవీంద్ర సాహిత్యంలో సూర్యచంద్రులని కొందరు అనేవారు. కాని వాళ్లిద్దరూ మాత్రం నాకెప్పుడు తటస్థపడినా "మీరు మద్రాసులో వున్నంతవరకూ వంగదేశం ముందుగా ఆలోచించడమా?" అని సాదరంగా అనేవాళ్లు. నిన్న మొన్నటిదాకా తెలుగు వాళ్లున్నారని, ఆంధ్రరాష్ట్రం వేరే వుందనీ ఎందరికి తెలుసు?

నా జ్ఞాపకం సరైందే అయితే 1937లో కాబోలు, రవీంద్రనాథ్ ఠాగోర్ పిఠాపురంరాజా పిలుపుపై వచ్చాడు. రాజావారికి బెంగాలీ మీద వెర్రి వ్యామోహం. 'వద్దు మహాప్రభో' అన్నా వినకుండా, బేలూరు నుంచి ముగ్గురు టీచర్లను రప్పించి, పిల్లలకు వంగభాష నేర్పించారు. అంతకుముందు నన్ను రెండుమూడుసార్లు అడిగారు. "వెంకటంగారూ! మీరు వారానికి ఒక్కరోజు మా సంస్థానానికి కేటాయించినా చాలు, వంగభాషలో మా చిరంజీవులు పండిపోతారు" అని రాజావారు అనడమే కాకుండా, కాకినాడ నుంచి మోటారు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బెంగాలీభాషలో చాలా తిరకాసులున్నాయి. రాయడం ఒకలాగు, పలకడం వేరొకలాగు వుంటుంది. పైగా ఎనిమిది రకాల మాండలికాలు ప్రధానమైనవి వున్నాయి. మరి, యివన్నీ కాచి వడపోసిన వాడినని నా మీద గౌరవమూ, నమ్మకమున్నూ రాజావారికి మీదుమిక్కిలిగా వున్నాయి. నిఘంటువు విషయంలో నేను చేయిచేసుకోలేదని పెద్దాయన చివరిదాకా నన్ను ఎత్తిపొడుపుమాటలు అంటూనే వుండేవారు. నేనా వెయ్యిగుళ్ల పూజారిని. అక్కడో కాలు, యిక్కడో వేలు పెట్టడం నాకు యిష్టం వుండదు. పిఠాపురంరాజావారిది పెద్దమనసు. రవీంద్రుడు వస్తుంటే స్టేషన్ నుంచి తమ కోటదాకా ఎర్రతివాచీ పరిపించి, కడియం నుంచి కనకాంబరాలు, కొవ్వాడ మల్లెలు తెప్పించి వాటి మీద నడిపించారు. మరీ, అంత సగౌరవంగా ఆహ్వానిస్తే ఠాగోర్ సంతోషించడా? నేను మాత్రం రాజాగారిని టర్బన్ లేనప్పుడు కలుసుకుని, వారి చెవిలో చిన్నసూచన చేశాను. ఆయన పెద్దగా మిక్కిలి సంతోషంతో నవ్వి "వెంకటంగారూ! ఆ బాధ్యత మీదే, మా దివాన్‌గారు మీ

కనుసైగల్లో వుంటారు” అన్నారు. ఠాగోర్ గౌరవార్థం వీణ సంగమేశ్వరశాస్త్రి కచేరీ ఏర్పాటు జరిగింది. కొన్ని సందర్భాలకు మనం నిమిత్తమాత్రంగానైనా కారకులు అవడం మహదానందాన్ని కలిగిస్తుంది. ఆనాడు సంగమేశ్వరశాస్త్రి కావించిన వీణావాదనం ఇప్పటికీ పిఠాపురం కోటగోడలకి చెవులు పెట్టి వినవచ్చు. రవీంద్రుడు ముగ్ధుడై, ఆయనని వీణతో సహా శాంతినికేతన్ ఆహ్వానించారు.

అప్పటికి రఘురామయ్య బాగా కుర్రాడు. కల్యాణం రఘురామయ్యంటే హిందుస్థానీపట్లు కొంచెం తెలిసినవాడు. ఈలపాటలో ప్రవేశం వుంది. అంతకు ముందు నేను శాంతినికేతనం వెళ్తుండగా రెండుమూడుసార్లు వస్తానని వెంట పడ్డాడు. “రఘూ! తొందరపడొద్దు. నీదగ్గర ప్రతిభ వుంది. అవకాశం దానంత టదే వచ్చి తలుపు తడుతుంది. అప్పుడు మాత్రం వూరికే ఈల వేస్తూ కూచోకుండా వెళ్లి తలుపు తియ్” అని చెపుతుండేవాణ్ణి. నేను చెప్పా పెట్టకుండా మోటారులో తీసుకువెళుతుంటే ఎక్కడో రెండోకృష్ణుడో, మూడోకృష్ణుడో కాబోలను కున్నాడు. తీరా చూస్తే వెండిగడ్డంతో ఠాగోర్! జెండాపై కపిరాజు పాడతానన్నాడు కల్యాణం. నేను వారించి ఈలపాట పాడమన్నాను. మీరు నమ్మరు, రాజావారు రాళ్లు కరిగి కోట ఏమవుతుందోనని గజగజలాడారు. రాళ్లు కొంచెం మెత్తబడ్డాయిగాని దేవుడిదయ, కరగలేదు. ఠాగోర్ రఘురామయ్యని భుజంతట్టి ‘నైటింగేల్ ఆఫ్ ఆంధ్రా’ అని బిరుదు యిచ్చారు. ఆ వేదిక మీదనే “గురుదేవులు ఠాగోర్‌పై పంచరత్నాలు ఆశువుగా వెంకటంగారు చెబితే మా కార్యక్రమానికి వన్నె, వాసి పెరుగుతుంది” అని రాజావారు అన్నారు. రవీంద్రుడు రాజావారిని వారించే ప్రయత్నం చేశారు. కొంచెం మొహమాటంగానే వుంటుంది కదా, కొంతవరకు గెడ్డం కాపుకాసినా. నేను అప్పటికే గళం ఎత్తాను. సభంతా నిశ్శబ్దం. గులాబీపువ్వు వేదికమీంచి కిందపడితే ఖంగున వినిపించింది. నేను రవీంద్రునిపై బెంగాలీలో ఒక పంక్తి, తెలుగులో ఒక పంక్తి – ఆ క్రమంలో ఆశువుగా చెప్పుకువెళ్లాను. కొండమీంచి రాళ్లు దొర్లినట్లు దొర్లాయి వంగపదాలు, తెలుగుముక్కలు! ఠాగోర్ ముఖంలోకి చూస్తే కవిత్వం పుడుతుంది. నేను ఆ మాట అంటుంటే, మధ్యలోనే

# భోళాశంకరుడు

నిజంగా ఆ వయసులో ఆవిడ ఓపికకి మెచ్చుకోవాలి. తుంగభద్ర ఒడ్డున డేరా వేయించుకుని. అందులో దంతపుకుర్చీలో కూచుని ఏనుగుల్ని కడిగిస్తున్నారు. ఆవిడ మైసూర్ మహారాజా వడయార్ తల్లి. తుంగలో తొమ్మిది ఏనుగుల్ని, భద్రలో పది ఏనుగుల్ని దింపి తోముతున్నారు. మరో మూడు మాత్రం చెట్టుకింద రికామిగా నిలబడి వున్నాయి. అవతల దసరా పండగ గట్టిగా నెలరోజులు కూడా లేదు. అప్పటికి కాస్త రంగు విరిగి, రూపం వస్తుందని పెద్దావిడ ఆశ. జయచామరాజ్ వడయార్ తండ్రిని మేము పెద్దవడయార్‌గా వ్యవహరించేవాళ్లం. డేరాలో వున్న పెద్దావిడ ఆయన తల్లిగారు. ఆవిడకి శివుడంటే వీరభక్తి, స్టాలిన్ అంటే అభిమానమూ. "అబ్బాయికి మీరు చెప్పండి, అవసరమైతే నోరు చేసుకోండి" అనేది కొన్ని కొన్ని సందర్భాలలో. పెద్దవడయార్ కూడా భోళాశంకరుడు. మైసూరు పెద్దకోట వాస్తుకి సంబంధించి సందేహాలు పట్టుకున్నాయి పెద్దవడయార్‌కి. ఎవరెన్ని చెప్పినా ఆయన మనసు కుదుట పడలేదు. ఆఖరికి నా కోసం కబురు పంపారు. ఇంకా నయం, పది నిమిషాలు అలస్యమైతే నేను వాళ్లకి దొరికేవాణ్ణి కాదు. మైసూరు నుంచి వచ్చిన మనుషులు తిరిగి, తిరిగి నేను చెన్నపట్నంలో వున్న సంగతి తెలుసుకుని అక్కడికి వచ్చారు. 1871 సెప్టెంబరు అని జ్ఞాపకం. దక్షిణం చూసే ఆర్మీ కమాండర్‌కి వున్నట్టుండి ఏదో ఆపద వచ్చింది. 'ఏదో' అని ఎందుకు అన్నానంటే అది బహిర్గతం చేసే అంశం కాదు. నన్ను వంగవోలు కొత్తపట్నం రేవు చేర్చి, అక్కడ నుంచి చెన్నపట్టణం తీసుకువచ్చారు. ఎంతైనా బ్రిటిష్‌వారు కార్యసాధకులు. అవసరం వాళ్లదైతే మరీ చురుగ్గా పనిచేస్తారు.



సమస్య చెప్పగానే రెండేముక్కలు ఇంగ్లీషులో చెప్పాను. సౌత్ కమాండర్ ఎగిరి గంతేశాడు. 'లండన్ సంప్రదించాలా' అన్నాను. "స్టాలిన్ సలహా అయితే వెంటనే పాటించడమే గాని సంప్రదించడం లేదు" అని కృతజ్ఞత నిండిన నవ్వుతో కరచాలనం చేశాడు కమాండరు. "మీవాళ్లు నన్ను ఉన్నపళంగా తీసుకువచ్చారు. తెల్లారేసరికి గుడివాడలో వుండాలి" అన్నాను. అతను వెంటనే బకింగ్‌హామ్ కాలువ లాకులు ఎత్తెయ్యండని ఉత్తర్వులు జారీ చేయించాడు. తన స్టీమరు వచ్చి రేవులో ఆగి కూత వేసింది. స్టీమర్ ఎక్కి, డెక్‌మీద నిలబడి చెయ్యి వూపుతుండగా, యిదిగో వీళ్లు వచ్చారు. 'ఇదీ సంగతి' అన్నారు. "అయితే అడ్డదారిన జీపులో వెళ్లిపోండి" అన్నాడు. స్టీమర్ దిగి జీపు ఎక్కాను. జీపు ఎక్కుతూ 'లాకులు కట్టేయించం'డన్నాను, జరిగిన అసౌకర్యానికి చింతిస్తూ. "ఫర్వాలేదులెండి, ఎటూ కాలువల్లో నీళ్లు లేవు" అన్నాడు కళాసీ.

తీరా జీపు దిగేసరికి ఏనుగులకి తలంటి పోయిస్తూ పెద్దావిడ! సరే, వచ్చినపని ముందు చూడడం నా పద్ధతి. కోటంతా పరిశీలనగా చూసి, 'వాస్తులో వీసమెత్తు తేడా లేదు, పల్లకీ మాత్రం వున్నచోటు నుంచి వేరేచోటుకి తరలించ' మన్నాను. "వసారాలో హొంపులుంటే దేశమంతా హొంపులుంటాయి" అనే వాస్తుసూక్తిని వినిపించాను. తర్వాత కోటలో వున్న దివాణం కుర్చీల మీద, మొహమల్ వస్త్రాలను మార్పించమన్నాను. "నేనెరిగి రెండు మూడు తరాలుగా అదే వస్త్రం వుండడంవల్ల పాతవాసన కొత్తవారికి భరింపశక్యం కాకుండా వుంది. మీకంటె అలవాటైంది కాబట్టి తెలియదు" అని చెప్పాను. కన్నడ ఆపేక్షలకు మరేవీ సాటిరావు. రాజమాత ఏనుగులపని వేరేవారికి పురమాయించి, కోటకి వచ్చి నాకోసం మైసూరు మసాలా దోశలు, బిసిబిళిబాత్ ప్రత్యేకంగా చేయించి వడ్డింపించారు!

పెద్దవడయార్ కృష్ణరాజసాగర్ గురించి కొన్ని సందేహాలు వెలిబుచ్చారు. "మా ఇలవేల్పు చాముండేశ్వరీదేవిని దర్శించి వెళ్లాలి, కొండమీదకు ఏనుగు అంబారీ సిద్ధం చేయిస్తున్నాను." అన్నారు వడయార్. 'వద్దులెండి, ఏనుగు మీద అయితే కొంచెం కాలాతీతం అవుతుందేమో, తమరన్నారు కనుక ఆ తల్లి దీవెనలకోసం కాలినడకనే వెళ్తా'నని అనుమతి తీసుకున్నాను.

# జంతర్ మంతర్

విజయనగరం నుంచి మెట్టమార్గాన కబురు అందింది. వెళ్లకతప్పదు. ఆ నగరంలో నాకున్న సంబంధం మాటలకు అందేది కాదు. ఒకసారి వేరే సందర్భంలో విజయనగరం రాజావారు కలిసినప్పుడు "మా ఆస్థానం మీద సత్యంగారికి చిన్నచూపు ఎప్పటికి తగ్గునో కదా" అన్నారు. నా ప్రాణం చివుక్కుమంది. "తమరు పెద్దలు. అలాంటి మాటలు పరియాచకానికి అన్నా కూడా నేను తట్టుకోలేను" అన్నాను. అందుకాయన ఎంతగానో చలించిపోయి "మీరు మా కుటుంబంలో ఒకరు" అని భుజం మీద చెయ్యి వేసి, వారి ఆంతరంగిక భవనానికి నడిపించారు. "లలితకళల ఉద్ధరణకి మీరేం చెప్పినా, నడుం బిగించడానికి సిద్ధంగా వున్నాం, యిందులో మీ జోక్యం ఎంత అధికంగా వుంటే యీ సంస్థానం అంత సంతోషిస్తుంది" అన్నారు. వారు అలాగ బాధ్యతలు పెంచుకుంటూ పోతుంటే నేను ఏమనగలను? అక్కడ వున్న ప్రాచీనగ్రంథాలను చూస్తూ వుండిపోయాను. ఇది జరిగి ఆరుమాసాలు దాటింది. మళ్లీ యిప్పుడు కబురు. చాలారోజులుగా విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం పనులు చాలా వుండిపోయాయి. చుట్టం పేరంటం కలిసొస్తుందని బయలుదేరాను.



"అరసవెల్లి సూర్యదేవాలయం, ఢిల్లీ జంతర్ మంతర్ రెంటినీ తులనాత్మక పరిశీలన చేసి, సమగ్రంగా నివేదిక పంపగలరా?" అని గ్రీనిచ్ నుంచి ప్రొఫెసర్ మాక్మిలన్ చాలారోజులుగా పోరుతున్నాడు. భూమి అక్షాంశ రేఖాంశాల దృష్ట్యా గ్రీనిచ్ కాలమానాన్ని నిర్దిష్టంగా ఎందుకు తీసుకుంటారో 1872లో కాబోలు సమగ్రవివరణ యిచ్చాను. ఖగోళశాస్త్రంతోబాటు గోళాల కక్ష్యలు స్పష్టంగా తెలిస్తే తప్ప యీ గణాంకాలు సాధించలేరు. 'స్టాలిన్ వివిఎస్ యీజ్ వన్ ఎమాంగ్ వన్' (అన్నీ తెలిసిన ఒకరిలో వివిఎస్ స్టాలిన్

ఒకరు) అని సర్ రిచర్డ్ బర్టన్ అనేవారు.  బర్టన్ అంటే కాలగమనంతో ఆడుకుంటాడు. భూగోళం అయన దృష్టిలో గోళీకాయ. సూర్యుడు ఆయన రిసెర్చి కాగితాల మీది పేపర్ వెయిటు. అంతకుముందు “నా చుట్టూ కాలం, కాలం చుట్టూ నేను” అని టైమ్ కాంగ్రెస్, బాంకాక్ సమావేశంలో పరిశోధనా పత్రాన్ని లాటిన్‌లో సమర్పించాను. అర్థం అయినవాళ్లు ఆశ్చర్యపోయారు. కాలమానంలో ఒక గంట పరిమాణాన్ని తీసుకుని, దాన్ని సన్నగా పొడిచేసి, సెకనులో వెయ్యోవంతు కింద నూరేశాను. కాలాన్ని యిలా భౌతికంగా పొడిచేసి గుట్టపోయడం అనే ప్రతిపాదన ప్రపంచమేధావులకు కొత్తదారి చూపింది. ఇవన్నీ వాళ్లన్నమాటలేగాని నాకేమీ అంత గొప్పగా తోచలేదు. ఈ జంతర్ మంతర్‌ని కాసేపు పక్కన పెట్టి, ప్రస్తుతాంశానికి వస్తాను.

రాజావారు స్వయంగా సంగీతకళాశాలకు తీసుకువెళ్లారు. ‘అరగంట కాలాన్ని మా కోసం యిక్కడ వెచ్చించా’లని ప్రత్యేకంగా పెద్దాయన అడిగితే కాదనడం ఎలా? జింకచర్మాల మీద మఠం వేసుకు కూచున్నాం. మంచి భారీవిగ్రహం, చుట్టూ శిష్యగణం. ఎర్రటి పట్టుపీతాంబరం కట్టుకుని, కాళ్లకి గజ్జెలు ధరించి, అంతటి విగ్రహమూ దూదిబొమ్మలా చిందులు వేస్తుంటే నివ్వెరపోవడం నావంతు అయింది. గంభీరమైన శ్రుతిసుఖమైన గాత్రం, తగిన గమకాలు, భావరాగప్రధానమైన ఆలాపన నన్ను ముగ్ధుణ్ని చేశాయి. అరగంట అనుకున్నది గంటకు పైగా సాగింది. తర్వాత నేను ఆ గంభీరమూర్తిని అభినందించడానికి అడుగులు ముందుకు వేశాను. ఆదిభట్ల నారాయణదాసుగా పరిచయం చేశారు రాజావారు. వారిపేరు వినడమేగాని చూచి ఎరుగను. నాగురించి కూడా దాసుగారదే అన్నారు. “సంగీత సాహిత్య నృత్య ప్రధానమైన యీ ప్రక్రియకు సంబంధించి మీరు సూచనలు యిచ్చినచో అది కళాసేవ యగును” అని ఆదిభట్లవారన్నారు. అచ్చతెలుగుపై వారికి పట్టు మిక్కిలిగా యున్నది. ఎన్నో






# రష్యాలో ఒకరోజు

ఏప్రిల్ 12.

మాస్కోలో సమయం సరిగ్గా ఉదయం 10.55 నిమిషాలు. గ్రహాంతర పరిశోధనాకేంద్రంలో 'ఖరోషా... ఖరోషా...' అని ఉత్సాహంగా రేడియోలో వినిపించింది. శాస్త్రవేత్తలు, ఇతర సిబ్బంది, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఒక్కసారి ఊపిరి పీల్చుకున్నారు. రష్యన్‌భాషలో 'ఖరోషా' అంటే 'నేను క్షేమం' అని అర్థం. అన్నది తొలి అంతరిక్ష యాత్రికుడు యూరి గగారిన్. అతడు మాట్లాడింది అంతరిక్షనౌక నుంచి. "స్టాలిన్‌గారికి నా తరుపున, సోవియట్ యూనియన్ తరుపున యీ అంతరిక్షం నుంచి ధన్యవాదాలు చెప్పడం నా కనీస కర్తవ్యంగా భావిస్తున్నాను" అన్నాడు యూరి. "ఇవన్నీ తర్వాత, ముందసలు అక్కడి నీ స్థితి, గతి ఎట్లా వున్నాయో చెప్పడం జాతికి అవసరం" అని అచ్చమైన నాటు రష్యన్‌భాషలో అన్నాను.




నేను నిజానికి పడుతూ లేస్తూ ఇంత దూరం రావాల్సిన అవసరం లేదు. "కాని యూరికి ఇప్పుడు కావల్సింది మనోనిబ్బరం. అది మీరు వస్తేనే వనకూడుతుంది..." అని లెనిన్‌గ్రాడ్ వర్గాల నుంచి వత్తిడి వచ్చింది.

అసలతని పేరు గెగారిన్. గగనానికి సంబంధించినవాడు కనుక గగారిన్ అనే నేను పిలిచేవాణ్ణి. నాకు పరిచయం అయ్యేనాటికి అతనికి సరిగ్గా ఇరవైఏళ్లు కూడా వుండవు. ఎక్కడో తజకిస్థాన్ మారుమూల ప్రాంతంలో, పచ్చటిపొలాలమధ్య పెరిగినవాడు. నేను అతని ఉత్సాహం మొదట్నించీ కనిపెడుతూనే వున్నా. ఎందుకంటే అంతరిక్షప్రయాణాలంటే తెలియందే ముంది? భూగోళం, ఖగోళం, భౌతికశాస్త్రం, విమానచోదనలో ప్రావీణ్యం, మంచిశరీరస్థితి, సరైన నిర్ణయం తీసుకోగల చొరవ, నిబ్బరం యివన్నీ వుండి తీరాలి. క్రితం రోజు తెల్లవారుజామున లాంచింగ్ పాడ్ దగ్గరకు చేరాను. ఒక పెద్దావిడ నేరుగా వచ్చి, నా చేతిలో రెండు చిలకడదుంపలు, కాసిని వేరుశెనక్కాయలు వుంచి పాదాభివందనం చేసింది. ఆమెను ఇంతకు ముందు చూసిన జ్ఞాపకం లేదు. "మా గగ్గూకి ఏమీ పర్వాలేదు కదా. మీరు భరోసా యిస్తే సాక్షాత్తూ ఆ భగవంతుడు యిచ్చినట్టు భావిస్తాను..." ఆమె కంఠం గద్గదమైపోయింది. అక్కడి అధికారి పరుగున వచ్చి ఆమెను 'గగారిన్‌తల్లి' అని పరిచయం చేశాడు. చిలకడదుంపలు అధికారికి అప్పగించి, ఆమెను వోదార్చాను. "మీ అబ్బాయి మరికొంతసేపటిలో యీ భూగోళపు పూర్తి స్వరూపాన్ని తను చూసి, మనందరికి చూపించబోతున్నాడు. మహాయోగులు సైతం అన్ని ఆకర్షణల నుంచి తప్పించుకోగలరు. కాని భూమ్యాకర్షణ నుంచి తప్పించుకోలేరు. మనవాడు అన్నింటినీ అధిగమించి, ఆకృతి తప్ప బరువు లేకుండా అడుగులు వేయడం మనం చూస్తాం" అని చెప్పాను. ఆమె కన్నీళ్లు తుడుచుకుంటూ వుల్లాసంగా నవ్వింది. అప్పుడే అక్కడకు వచ్చిన యూరి "అమ్మ ముఖంలో యీ నవ్వు చూసి ఎన్నాళ్లయిందో! ఆ నవ్వు వెనుక ఆమెకు మీ మీదగల నమ్మకం అభిమానం కనిపిస్తున్నాయి" అంటుండగా నేను ప్రస్తావన మార్చాను.



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Venkata+Satya+Stalin**

* * *